రెబ్బెన: కొండపల్లిలో బీఆర్ఎస్‌లో చేరిన వారికి కండువాలు కప్పి ఆహ్వానిస్తున్న కోవ లక్ష్మి

జైనూర్: కారు గుర్తుపై ఓటు వేయాలని అభ్యర్థిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

ఆశీర్వదించండి అభివృద్ధి చేస్తా

వాంకిడి: అభ్యర్థి కోవలక్ష్మికి స్వాగతం పలుకుతున్న ఆయా గ్రామాల ప్రజలు

- ఆసిఫాబాద్ బీఆర్ఎస్అభ్యర్థి కోవ లక్ష్మి
- వాంకిడి మండలంలో విస్తృత ప్రచారం
- గెలిపిస్తే గ్రామాలను అభివృద్ధి చేస్తానని హామీ

వాంకిడి,నవంబర్27: ఆసిఫాబాద్ నియోజకవర్గంలోని అన్ని గ్రామాల అభివృద్ధే ఎజెండాగా పనిచేస్తానని బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కోవ లక్ష్మి అన్నారు. మండలంలోని బోర్డ, జైత్‌పూర్, తేజపూర్, ఇంధాని, ఖిర్డీ, సరాండీ, అర్జుగూడ, కోసార, బంబార గ్రామాల్లో సోమవారం నిర్వహించిన ఎన్నికల ప్రచార కార్యక్రమాల్లో కోవలక్ష్మి హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో ఎమ్మెల్యే అభ్యర్థి కోవ లక్ష్మి మాట్లాడుతూ సీఎం కేసీఆర్ ఆసిఫాబాద్ అభ్యర్థిగా తనకు అవకాశం ఇచ్చారని, ప్రజలు ఆశీర్వదిస్తే ఎమ్మెల్యేగా సేవ చేస్తానన్నారు. కాంగ్రెస్,నాయకులు ఓట్ల కోసం గ్రామాల్లోకి వచ్చినపుడు వారు పాలించే రాష్ట్రాల్లో అమలయ్యే సంక్షేమ పథకాలపై నిలదీయాలని పిలుపునిచ్చారు. తన గెలుపునకు అన్ని కుల సంఘాల నాయకులు, మహిళా సంఘాల సభ్యులు, ప్రజలు కారు గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆమె కోరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు, జడ్పీటీసీ అజయ్ కుమార్, స్థానిక ఎంపీపీ ముండే విమలాబాయి, సింగిల్ విండో చైర్మన్ జాబోరే పెంటయ్య, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు బండే తుకారాం, సయ్యాద్ అయ్యూబ్, కమలాకర్, నాయకులు దీపక్ ముండే, అశోక్, రాజ్‌కుమార్, సోమేశ్వర్, నేపాజీ, ఆషామ్, బీఆర్ఎస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

● రెబ్బెన మండలంలో..

రెబ్బెన, నవంబర్ 27: ఆసిఫాబాద్ బీఆర్ఎస్ ఎమ్మెల్యేగా ఆశీర్వదిస్తే అన్ని గ్రామాలను శక్తివంచన లేకుండా అభివృద్ధి చేస్తానని, బీఆర్ఎస్ సర్కారుతోనే అభివృద్ధి సాధ్యమని ఆసిఫాబాద్ అభ్యర్థి కోవ లక్ష్మి పేర్కొన్నారు. మండలంలో ఆదివారం రాత్రి గంగాపూర్, లక్ష్మిపూర్, ఎడవెళ్లి, కొండపల్లి గ్రామాల్లో విస్తృత ప్రచారం నిర్వహించి బీఆర్ఎస్ కు ఓటు వేసి భారీ మెజార్టీ తో గెలిపించాలని అభ్యర్థించారు. గంగాపూర్, ఎడవెళ్లి, కొండపల్లి గ్రామాల్లో పలువురు బీఆర్ఎస్ లో చేరగా వారికి కండువాలు కప్పి ఆహ్వానించి మాట్లాడారు. బీఆర్ఎస్ సర్కారు అన్ని వర్గాల అభ్యున్నతికి పెద్దపీట వేసి సంక్షేమ పథకాలు అందిస్తుందన్నారు. స్థానికంగా ఉండే తనకు ఓటు వేసి గెలిపిస్తే అందుబాటులో ఉండి అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తానన్నారు. ఎడవెల్లిలో పత్తి సాగర్, కమ్మరి శేఖర్, మానేం తిరుపతి ఆధ్వర్యంలో సుమారు 50 మంది బీఆర్ఎస్ లో చేరగా వారికి కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ జుమ్మిడి సౌందర్య, జడ్పీటీసీ వేముర్ల సంతోశ్, సింగిల్ విండో చైర్మన్ కార్నాథం సంజీవ్‌కుమార్, ఎంపీటీసీ వోల్వోజి హరిత, సర్పంచ్‌లు వడ్డె శాంత, పందిర్ల వినోద, కోలే శ్యాంరావు, ఉప సర్పంచ్ మడ్డి శ్రీనివాసగౌడ్, మాజీ జడ్పీటీసీలు పల్లె ప్రకాశ్‌రావు, అజ్మీర బాబురావు, మాజీ సర్పంచ్ సులోచన, మాజీ సర్పంచ్ వెంకటేశం, మున్నూరుకాపు సంఘం రైతు మండలాధ్యక్షుడు మిట్ట రాజేశం, మైనార్టీ నాయకుడు రహీం పాషా, మన్నెవార్ సంఘం నాయకుడు కమ్మరి మహేశ్, బీఆర్ఎస్ గ్రామాధ్యక్షుడు ఎర్ర మహేశ్, నాయకులు వోల్వోజి వెంకటేశంచారి, పి. మధునయ్య, జుమ్మిడి ఆనందరావు, వడ్డె పోచం, పర్వతాలు, దెబ్బటి తిరుపతి, కార్నాథం సతీశ్, ముంజం రూపేశ్వర్, ముంజం దాసు, నానవేజి రవీందర్, నంది రాజ్‌కుమార్, ముంజం క్రిష్ణయ్య పలువురు ఉన్నారు.

● కోవ లక్ష్మి గెలుపే లక్ష్యం

జైనూర్,నవంబర్ 27 : ఈ ఎన్నికల్లో ఆసిఫాద్ ఎమ్మెల్యే అభ్యర్థి కోవ లక్ష్మి గెలుపే లక్ష్యంగా పని చేస్తున్నామని మండల మైనార్టీ నాయకులు మోయిన్ అన్నారు. మండలంలోని పవర్‌హౌజ్ కాలనీ, శివాజీనగర్,బాలాజీనగర్ తదితర గ్రామాల్లో మండల బీఆర్ఎస్ నాయకులతో కలిసి ప్రభుత్వ పథకాలు, మ్యానిఫెస్టోను వివరిస్తూ సోమవారం గడపగడపకూ విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఈ ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి అభ్యర్థి కోవ లక్ష్మిని గెలిపిస్తే నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తారని ప్రజలకు వివరించారు. ఈ ఎన్నికల ప్రచార కార్యక్రమంలో నాయకులు సంతోశ్, భూమన్న, రమేశ్, హమీల్, సుంకయ్య, అయ్యూబ్, రియాజ్, హన్మంత్, మిహిన్ ఆయా గ్రామాల్లోని నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

● ప్రజలపై కాంగ్రెసోళ్లది కపట ప్రేమ

తిర్యాణి,నవంబర్ 27 : ప్రజలపై కాంగ్రెసోళ్లది కపట ప్రేమ అని వారి మాయ మాటలు నమ్మితే మోసపోతామని ఆసిఫాబాద్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు హన్మండ్ల జగదీశ్ అన్నారు. మండలంలోని తలాండి,పెర్కపల్లి, నాయకపుగూడ,ఎస్సీకాలనీ, మండల కేంద్రంతో పాటు భీమారం తదితర గ్రామాల్లోని పార్టీ శ్రేణులతో కలిసి సోమవారం విస్తృత ప్రచారం నిర్వహించారు. అలాగే మండలంలోని మందగుడ, ఖైరిగూడ, పంగిడిమాధర, గంభీరావుపేట్, చింత పల్లి, ఏదులపాడ్, మాణిక్యాపూర్, తదితర గ్రామాల్లోని సర్పంచ్‌లు అభ్యర్థి కోవ లక్ష్మి గెలుపే లక్ష్యంగా ప్రచారం నిర్వహించారు. ఈకార్యక్రమాల్లో ఏకోటూరిజం చైర్మన్ తుంరం గోపాల్, రైతు బంధు సమితి మండలాధ్యక్షుడు బొమ్మగోని శంకర్‌గౌడ్, బీఆర్ఎస్ యువ నాయకులు సంఘం రఘు,అట్టెం సుమన్, కార్యూరి కిరణ్, దుర్గప్రసాద్,కల్యాణం నరేశ్, మెస్రం మారుతి ఆయా గ్రామాల్లోని సర్పంచ్‌లు,కార్యకర్తలు పాల్గొన్నారు.

● కెరమెరి మండలంలో..

కెరమెరి, నవంబర్ 27: అసెంబ్లీ ఎన్నికలకు చివరి రోజు కావడంతో నాయకులు మండలంలో ముమ్మరంగా ప్రచారం నిర్వహించారు. ప్రజాప్రతినిధులు, నాయకులు వాడ వాడలా తిరుగుతూ ప్రభుత్వ పథకాలను వివరిస్తూ కారు గుర్తుకు ఓటు వేయాలని కోరారు. ఎంపీపీ పెందోర్ మోతీరాం, జడ్పీటీసీ సెడ్మాకి దుర్పతాబాయి, వైస్ ఎంపీపీ సయ్యద్ అబుల్ కలాం ఆధ్వర్యంలో నాయకులు వేర్వేరుగా ప్రచారం చేస్తూ కాంగ్రెస్‌కు ఓటేస్తే బతుకులు ఆగమైతాయని, బీఆర్ఎస్‌తోనే ప్రగతి సాధ్యమని వివరించారు. వారి వెంట ఎంపీటీసీ ఇప్తేకర్ అహ్మద్, మాజీ కోఆప్షన్ సభ్యుడు షేక్ ఖుత్బొద్దీన్, కెరమెరి ఉపసర్పంచ్ నిసార్, నాయకులు యూనుస్, గుజ్జుల వెంకటేశ్, షేక్ యూసుఫ్ పాల్గొన్నారు

● బీఆర్ఎస్ బైక్ ర్యాలీ

సిర్పూర్(యు) నవంబర్ 27: మండలంలో సోమవారం పలు గ్రామాల్లో బీఆర్ఎస్ నాయకులు జిల్లా గ్రంథాలయ చైర్మన్ కనక యాదవ్‌రావ్ ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కేంద్రంతో పాటు ఆయా గ్రామాలకు దాదాపు 40 కిలో మీటర్లు బైక్ ర్యాలీ చేసి కారు గుర్తుకు ఓటు వేయాలని ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ ఆత్రం ప్రకాశ్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఆత్రం భగ్వంత్ రావ్, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కెరమెరిలో ఈవీఎం మిషన్ నమూనాను మహిళకు వివరిస్తున్న అభ్యర్థిస్తున్న జడ్పీటీసీ దుర్పతాబాయి

తిర్యాణి మండల కేంద్రంలో ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు హన్మండ్ల జగదీశ్

సిర్పూర్(యు): బైక్ ర్యాలీ తీస్తున్న బీఆర్ఎస్ నాయకులు

మాట్లాడుతున్న ఎన్నికల ప్రత్యేక పరిశీలకులు అజయ్ మిశ్రా, దీపక్ మిశ్రా

ఎన్నికలను పకడ్బందీగా నిర్వహించాలి

● ఎన్నికల ప్రత్యేక పరిశీలకులు అజయ్ మిశ్రా, దీపక్ మిశ్రా

ఆసిఫాబాద్ అంబేద్కర్‌చౌక్, నవంబర్ 27: అసెంబ్లీ ఎన్నికల్లో భాగంగా 30న జరగనున్న పోలింగ్ ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించాలని ఎన్నికల ప్రత్యేక పరిశీలకులు అజయ్ మిశ్రా, దీపక్ మిశ్రా పేర్కొన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ బొర్కడే హేమంత్ సహదేవరావు, ఎన్నికల సాధారణ పరిశీలకుడు రాహుల్ మహివాల్, పోలీసు పరిశీలకుడు డీకే. దరి, ఎస్పీ. సురేశ్ కుమార్‌తో కలిసి ఎన్నికల నిర్వహణపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జిల్లాలోని 001-సిర్పూర్, 005-ఆసిఫాబాద్ నియోజకవర్గాలకు 30జరగనున్న పోలింగ్ ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించేందుకు పూర్తిస్థాయి ఏర్పాట్లతో సిద్ధంగా ఉండాలని చెప్పారు. జిల్లాలో ఎన్నికల ప్రక్రియ నిర్వహణకు 719 మంది ప్రీసైడింగ్ అధికారులు, 719 మంది సహాయ ప్రీసైడింగ్ అధికారులు, 1438 మంది ఇతర ప్రీసైడింగ్ అధికారులు, 94 మంది సూక్ష్మ పరిశీలకులను నియమించామని తెలిపారు. దివ్యాంగులు, 80 సంవత్సరాల వయసు పైబడిన వృద్ధులు 98 మందిని గుర్తించి హోం ఓటింగ్ పూర్తి చేశామని తెలిపారు. డిసెంబర్ 3న జరగనున్న కౌంటింగ్ కోసం జిల్లా సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో కౌంటింగ్ కేంద్రాన్ని ఏర్పాటు చేసి అవసరమైన చర్యలు చేపట్టామన్నారు. జిల్లాలో నియమావళిని పకడ్బందీగా అమలు చేసేందుకు అధికారుల సమన్వయంతో పనిచేస్తున్నారని, ఓటర్లకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పూర్తిస్థాయి సౌకర్యాలు ఏర్పాటు చేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అధికారులు, ఎన్నికల విభాగం అధికారులు పాల్గొన్నారు.

ఎన్నికలకు పూర్తి ఏర్పాట్లతో సిద్ధంగా ఉండాలి

ఆసిఫాబాద్ అంబేద్కర్‌చౌక్, నవంబర్ 27 : అసెంబ్లీ నియోజకవర్గ ఎన్నికల నేపథ్యంలో జిల్లాలో ఏర్పాటుచేసిన పోలింగ్ కేంద్రాల్లో పూర్తిస్థాయి ఏర్పాట్లు చేయాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ బొర్కడే హేమంత్ సహదేవరావు అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో ఆసిఫాబాద్ రిటర్నింగ్ అధికారి దాసరి వేణు, ఇన్‌చార్జి జిల్లా పంచాయతీ అధికారి ఉమర్ హుస్సేన్ లతో కలిసి మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, మండల పంచాయతీ అధికారులు, పంచాయతీ కార్యదర్శులతో పోలింగ్ కేంద్రాల్లో ఏర్పాట్లపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, గ్రామ పంచాయతీలలో అధికారుల పరిధిలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాల్లో ఎన్నికల అధికారులు, సిబ్బంది, ఓటర్లకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఏర్పాట్లు చేయాలని సూచించారు. పోలింగ్ రోజున ప్రతి 2 గంటలకు పోలింగ్ శాతాన్ని సెక్టోరల్ అధికారులకు అందించాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

● సూక్ష్మ పరిశీలకుల పాత్ర కీలకం

ఆసిఫాబాద్ అంబేద్కర్‌చౌక్, నవంబర్ 27: అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో జిల్లాలోని సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల్లో సూక్ష్మ పరిశీలకుల పాత్ర కీలకమైనదని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ బొర్కడే హేమంత్ సహదేవరావు అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో ఎన్నికల సాధారణ పరిశీలకుడు రాహుల్ మహివాల్, పోలీస్ పరిశీలకులు డీకే దరితో కలిసి జిల్లాలోని 2 నియోజకవర్గాలలో ఉన్న 92 సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలలో నిర్వహించవలసిన విధులు, పనులపై సూక్ష్మ పరిశీలకులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలోని 001-సిర్పూర్, 005-ఆసిఫాబాద్ నియోజకవర్గాలలో 92 సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను గుర్తించామని, 30న జరగనున్న పోలింగ్ కోసం పూర్తిస్థాయి ఏర్పాట్లతో సిద్ధంగా ఉన్నామని తెలిపారు. పోలింగ్ కేంద్రాల్లో వెబ్ కాస్టింగ్, సీసీ కెమెరాల ఏర్పాట్లపై పర్యవేక్షించాలని, తమ పోలింగ్ కేంద్రం పరిధిలోని సెక్టార్ అధికారితో సమన్వయంతో ఉండాలని తెలిపారు. ఈ క్రమంలో సూక్ష్మ పరిశీలకుల పాత్ర కీలకమైనదని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల విభాగం అధికారులు పాల్గొన్నారు.

● నియమావళిని కచ్చితంగా పాటించాలి

ఆసిఫాబాద్ అంబేద్కర్‌చౌక్, నవంబర్ 27: అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో జిల్లాలో ఎన్నికల ప్రవర్తనా నియమావళిని ప్రతి ఒక్కరూ కచ్చితంగా పాటించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ బోర్కడే హేమంత్ సహదేవరావు ఒక ప్రకటనలో తెలిపారు. ఎన్నికల నిర్వహణలో భాగంగా వివిధ రాజకీయ పార్టీలు తాము చేస్తున్న బహిరంగ సభలు, ఎస్ఎంఎస్, ప్రచారాలను నిబంధనల ప్రకారం 48 గంటల వ్యవధిలో భాగంగా ఈ నెల 28న సాయంత్రం 5 గంటలకు ముగించాలని తెలిపారు.